సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 11, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : సోమవారం ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.

# ఘన చరిత్ర ఉన్న సోమప్ప దేవాలయ అభివృద్ధికి నిధుల కొరత

- నిధుల కేటాయింపుల్లో మొండిచేయి
- మహాశివరాత్రి పర్వదినాలలో హడావుడి పనులు
- ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ సమస్య
- అన్యాక్రాంతమైన దేవాలయ భూములు
- ఆదాయం లేక అభివృద్ధి శూన్యం
- ప్రజాప్రతినిధులు హామీలు తప్ప అమలు లేదు





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సోమప్ప దేవాలయం నిధుల కొరతతో అభివృద్ధి పనులు జరగక ఎక్కడ వేసి గొంగడి అక్కడే ఉందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంద ల సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వపనరంగా నిధులు కేటాయించకుండా వివక్షత, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం విచారకరమని పలువురు భక్తులు అంటున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెర్వు శంభులింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి సంవత్సరం భారీగా నిధులు కేటాయిస్తూ, సోమప్ప దేవాలయ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా మొండి చెయ్యి చూపడటం బాధాకరమని పలువురు భక్తులు పేర్కొంటున్నారు. నిధుల కొరతతో దేవాలయ అభివృద్ధి పనులు జరగడం లేదు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా హడావుడి తాత్కాలిక ఏర్పాట్లు చేసి చేతులు దులుపు కుంటున్నారని భక్తులు విమర్శించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దైవదర్శనానికి వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు, దివ్యాంగులకు కనీస సౌకర్యాలు అందక ట్రాఫిక్ సమస్యలతో చుక్కలు కనిపిస్తున్నాయి. ఇరుకు రోడ్లతో భక్తులు గంటల కొద్ది ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆలయానికి ఆదాయం మార్గంగా ఉన్న దేవుని భూములు అన్యాక్రాంతమైన పట్టించుకునేవారు లేరు. ఆలయం చుట్టూ వరిపొలాలు విస్తరించాయి. ఆలయ భూములు మాయమయ్యాయి. ఆలయ భూముల పంటల ద్వారా వచ్చే ఆదాయం లేకపోవడంతో అభివృద్ధి పనులు పడకేశాయి. ఆలయ దర్శనానికి వచ్చే ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీలు తప్ప అమలులేదు. నిధుల కొరతతో కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ కమిటీ

మిగతా 5లో

# బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నుండి వారం రోజుల్లో అమరవాణి, అప్పాజీపేట దోమలపల్లి, కాకుల కొండారం, నర్సింగ్ బట్ల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్‌ను పరిశీలించారు. అంతేకాక ఉదయ సముద్రం ఎడమ కాలువ పనులను సైతం పరిశీలించారు. ఇది వరకే చౌడంపల్లి చెరువును నీటితో నిపినందున చౌడంపల్లి చెరువును పరిశీలించడంతోపాటు, ఉదయసముద్రం పంపు హౌస్ నుండి బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను సైతం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ఎడమకాలువ డిస్ట్రిబ్యూటరీ నుండి వారం రోజుల్లో అమరవాణి అప్పాజీపేట, దోమలపల్లి చెరువులను నింపాలని అలాగే నీటిని కొనసాగిస్తూ కంచెన పల్లి చెరువు వరకు నీరు ఇవ్వాలని, నర్సింగ్ బట్ల చెరువులను సైతం నింపాలని చెప్పారు. అనంతరం అన్నపర్తి, బుద్ధారం చర్లపల్లి భీమా సముద్రాన్ని లింక్ చైన్ ఉన్న చెరువులను నింపేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ విఠలేశ్వర్, ఏఈ నవీన్, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ 18 నామినేషన్లు దాఖలు

నల్గొండ జిల్లా బ్యూరో



వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన సోమవారం (18)మంది అభ్యర్థులు (27) సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరపున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరపున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరఫున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి పాల్, ఎస్.సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డిలు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. సోమవారం మొత్తం (18) మంది అభ్యర్థులు (27) నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.



# హాలియాలో కందుల కొనుగోలు కేంద్రం

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల హలియ వ్యవసాయ మార్కెట్లో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ మురళి చారి. సంఘ సెక్రెటరీ రావుల సత్యం ఏవో సరిత, మార్కెట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి . ఏఈఓ కళ్యాణ్ సంఘం సిబ్బంది శంకర్, జానకి రాములు,



సీనయ్య, ఆయుభ్ ఖాన్, మత్తయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 ఫిబ్రవరి 2025

## చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ–బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చిలుకూరులోని చారిత్రాత్మకమైన శ్రీ చిల్కూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌మీద కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చఅని,ఇలాంటి దాడికి పాల్పడిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కార్వాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో దాడులకు,దౌర్జాన్యాలకు తావులేదని, ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులందరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇక్కడి దేవాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహిస్తూ, దేవాలయానికి విచ్చేసే,భక్తులకు తగిన హితోపదేశంచేసి, వారిని భక్తి,ఆధ్యాత్మిక మార్గంలోకి తీసుకురావడంలో ఎంతో విశేషంగా కృషి చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పెద్దపీటంవేసి, ఇక్కడి దేవాలయాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించి, భక్తులనుంచి విశేష ఆదరణను చూరగొంటున్న రంగరాజన్‌మీద దుండగులు ఏకంగా దాడికి దిగడం వెనుక మతోన్మాదుల కుట్ర దాగి ఉందని,ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని ఆమె చెప్పారు. భక్తికి,అధ్యాత్మిక బోధనకు ప్రధాన కేంద్రంగా భాసిల్లుతున్న చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ చేస్తున్న కృషిని,గుర్తు తెలియని మతోన్మాద దుండగులు ఆయనమీద దాడికి పాల్పడ్డారని, రంగరాజన్‌మీద దాడికి పాల్పడిన నిందితులను పోలీసు యంత్రాంగం సత్వరమే పట్టుకుని,వారిని కఠినంగా శిక్షించాలని బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : కార్పొరేటర్ మాజీ మార్తా వాణి ప్రసాద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పినకు ఎల్లవేళలా కృూషి చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం లేక్ వ్యూ కాలనీవాసులు, అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్, మైత్రి లేక్ వ్యూ అపార్ట్మెంట్ సభ్యులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ సేవలకు గాను ఘన సన్మానం చేసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్తా వాణి ప్రసాద్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను ప్రజలు తన దృూ ఎష్టికి తీసుకురాగానే వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృూఎషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, మైత్రి అసోసియేషన్



సంజయ్, ఇండియా లింక్ వ్యూ ఫ్రెంట్ రేవతి, హరిబాబు, కాంగ్రెస్ పార్టీ లీడర్ మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ లీడర్ జస్వంత్ పాల్గొనడం జరిగింది.

## జాంబాగ్ యాదవ సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జాంబాగ్‌లోని యాదవ సంఘం భవనంలో ఆదివారం అగర్వాల్ మానవ సేవా మంచ్, జాంబాగ్ యాదవ సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బి.జె.పి. గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి. పాండు యాదవ్, విఠోటా దేవాలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్,కోశాధికారి ఏషం మనీష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్,స్వరూప్,ఏషియన్,ఈ.ఎన్.టి.,కేర్,ఎన్.కె.డెంటల్ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బీజేపి నాయకులు

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అన్ని నివాసాలకు ఇంటి పన్నులు తీసుకోడంతో పాటు ఆన్‌లైన్‌లో ఇంటి యజమాని పేరు వచ్చేలా చూడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ అధ్యక్షులు కమల్, కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో గ్రామకంఠంలో నిర్మించి నివసిస్తున్న నివాసాలకు చెల్లించిన ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యలయంలోని ప్రజాదర్బార్‌లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2018, 19, 20వ సంవత్సరంలలో చెల్లించిన పన్నులకు ఇంటి పేరు చేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, నల్లా కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించడంలేరని తెలియజేశారు. ఇంటి పన్నులను ఆన్‌లైన్లో వచ్చే విధంగా అవకాశం కల్పిస్తే రిజిష్ట్రేషన్ చే యించుకుంటారని, మున్సిపల్‌కు మరింత ఆదాయం పెరుగుతుందని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో



ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, నాయకులు లిఖిత , రామునాయక్, వెంకన్న, బొమ్మ యాదగిరి, వంశీ, అనీల్, రాజు, ఇలైకుమార్, శ్రీనివాస్, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 1561 ఆర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 1561 ఆర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,ముకుందరెడ్డిలు పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమకు అందజేసిన ఆర్జీలను సంబంధిత జిల్లా అధికారులు సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా సివిల్ సప్లయ్‌కు సంబంధించి 743,గృహ నిర్మాణకు సంబంధించి 735 ఆర్జీలు,పెన్షన్లకోసం 55 ,డి.ఈ.ఓ. కార్యాలయానికి 4,ఇతర శాఖలకు సంబంధించి 24 దరఖాస్తులు అందినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు ఆర్. రోహిణి,జి. ఆశన్న,కోటాజీ,డి.ఎం.హెచ్.ఓ.డా. జె. వెంకటి,సుబ్రమణ్యం ,ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతుగా వస్తురూపేనా ధన రూపేనా సహాయాన్ని అందజేస్తున్నారు. సోమవారం నిజాంపేట్ గోకుల్ కన్స్ట్రక్షన్ ప్రోప్రైటర్లు మధుసూదన్ రెడ్డి, తిరుపాలయ్యలు రూ.51,000 అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రెడ్డి, పి.రాంబాబు , సిహెచ్ లింగయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లకు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి, అభివృూఎద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ తరువున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## నాణ్యమైన డయాలసిస్ సేవలు మరింత చేరువలో
## –అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం–ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్





హైదరాబాద్, మేజర్ న్యూస్: అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న అపోలో డయాలసిస్ క్లినిక్స్ తన కొత్త డయాలసిస్ కేంద్రాన్ని వరంగల్ అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం మూత్రపిండ సమస్యలు (కిడ్నీ సమస్యలు) ఎదుర్కొంటున్న రోగులకు అత్యుత్తమ డయాలసిస్ వైద్య సేవలు అందించడం అధునాతన సాంకేతికతతో నిర్మించబడిన ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన నెఫ్రోలజిస్ట్‌లు (కిడ్నీ నిపుణులు), ప్రత్యేక శిక్షణ పొందిన డయాలసిస్ సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారు. రోగులు ఇకపై ఆరోగ్యశ్రీ, ఇతర ప్రధాన వైద్య బీమా పథకాల ద్వారా డయాలసిస్ సేవలను పొందవచ్చు. ఇది రోగుల కోసం ఆర్థికంగా సులభతరం చేస్తుంది. మా లక్ష్యం ప్రపంచస్థాయి వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులో కల్పించడమే.

అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం సందర్భంగా ప్రముఖుల వ్యాఖ్యలు

డా.నిర్మల్ పాలపయ్య ఎండి., డిఎం., సీనియర్ నెఫ్రోలజిస్ట్

డయాలసిస్ చికిత్సలో వేగం, సమగ్రత ఎంతో అవసరం, మూత్రపిండ సంబంధిత వ్యాధులను సమయానికి గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను పెంచవచ్చు. ఈ డయాలసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

ఎం. సుధాకర్‌రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అపోలో డయాలసిస్ క్లినిక్స్

ఈ అధునాతనమైన డయాలసిస్ క్లినిక్ ద్వారా అనేకమంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉన్నతమైన డయాలసిస్ సేవలను అందించడం జరుగుతుంది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేట్ బీమా పథకాల సహకారంతో సేవలన అందించడం ద్వారా, ప్రతిడయాలసిస్ రోగి తగిన చికిత్స పొందేలా చేయడమే మా లక్ష్యం. భవిష్యత్తులో, అపోలో డయాలసిస్ క్లినిక్‌లు నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా జిల్లాలకు, మండలాల స్థాయికి కూడా విస్తరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించడానికి సిద్ధం చేస్తున్నాము. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవ జ్ఞులైన వైద్య సిబ్బంది సహకారంతో ప్రపంచస్థాయి డయాలసిస్
సేవలను ప్రతి రోగికి అందేలా, కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

ఎన్. సంపత్‌రావు, చైర్మన్, ఎన్ఎస్ఆర్ గ్రూప్

మా హాస్పిటల్‌లో అపోలో డయాలసిస్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయం. అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది. మేము మరిన్ని రోగులకు ఈ కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది.మేము మరిన్ని రోగులకు ఈ సేవలను అందించడానికి కృషి చేస్తామన్నారు.

అపోలో డయాలసిస్ క్లినిక్ గురించి:అపోలో డయాలసిస్ భారత దేశంలో ప్రముఖ మూత్రపిండ సంరక్షణ సేవలను అందించే సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, అసోం, బీహార్, పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో 140+ కేంద్రాలతో మా సేవలు విస్తరించాయి.

# అక్రమ ఇసుక రవాణా

# ట్రాక్టర్లు పట్టివేత ఎస్ఐ మధు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఆదివారం తెల్లవారుజామమున కనగల్ నుండి కొప్పోలు గ్రామానికి అక్రమంగా, దొంగతనముగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్నారు అని సమాచారం రాగా, గుర్రంపోడు పోలీసు వారు తెల్లవారు జామున 0500 గంటల సమయములో కొప్పోలు బస్టాండ్ వద్ద నిర్వహించిన తనికీలలో రెండు ట్రాక్టర్‌లు ఇసుక లోడుతో కనగల్ వాగు నుండి కొప్పోలు గ్రామానికి ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయనైనది. ట్రాక్టర్ ఇంజన్ నెం.ఏపి24ఏవై6461, ట్రాలీ నెంబర్ ఏపి24ఏవై6462, ట్రాక్టర్ ఇంజన్ నెం.ఏపి22ఏఎల్7615, ట్రాలీ నెంబర్ టిఎస్05యుడి6958గా కలదు. రెండు ట్రాలీల నిండుగా ఇసుక కలదు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

### ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపిస్తే

# ఈడబ్ల్యూఎస్

# రిజర్వేషన్ కోట రద్దవుతుంది

### పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపిస్తే అగ్రవర్ణాల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోట రద్దవుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు సోమవారం నల్లగొండ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు బిసి అభ్యర్థులను మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు మొత్తం ఓటర్లు 24 వేల మంది ఉండగా 4000 అగ్రవర్ణాలు 20000 బీసీలు ఉన్నారని ఆయన చెప్పారు పూల రవీందర్ సుందర్ రాజులకు మద్దతుగా ఆయన బిసి సంఘం జాతీయ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ర్యాలీలో పాల్గొని మద్దతు ప్రకటించారు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులు ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని 2028 సాధారణ ఎన్నికల్లో బీసీలంతా ఎస్సీ నియోజకవర్గం బీసీలంతా మద్దతు తెలియజేస్తారని 2028 సాధారణ ఎన్నికల్లో బీసీల ప్రభుత్వం ఏర్పడుతుందని బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతాడని ఆయన జోస్యం చెప్పారు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీల ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు చెప్పారు ఉపాధ్యాయ ఓటర్లతో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెచ్చరేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం.

### ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి

# చివరి ఆయకట్టు వరకు అందించాలి

### మండల రైతు సోదరుల విజ్ఞప్తి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ నీటిని విడుదల చేసి చేయనట్టు కాకుండా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని, కొద్ది శాతం నీటిని విడుదల చేయడంతో రైతులు 69 డిబిఎం కాల్వకు గల గేట్ల దగ్గర రాళ్లను అడ్డుగా వేసి నీటిని తమ పొలాలకు మళ్లిస్తూ కింది పొలాల రైతులకు రాకుండా చేస్తున్నారని దానివలన క్రింద గల రైతులకు పంట పొలాలు ఎండిపోతున్నాయని, అధికారులు చొరవ తీసుకొని కాలువలలో రైతులు ఎక్కడ అడ్డుకట్టలు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాలువ వస్తుందని, పంటలు పండుతాయని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఇప్పుడు నీరు రాకపోవడంతో నిరాశ చెంది ఇబ్బందులు పడుతున్నామని, నీరు రాక పంటలు ఎండిపోతే అప్పుల బారిన పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నీటిని విడుదల చేసి పంటలు పండే విధంగా చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. దేశానికి అన్నం పెట్టి రైతులను ఇబ్బంది పెట్టకుండా సాగు నీటిని అందించి వారి కళ్ళలో ఆనందం చూడాలని అలాంటప్పుడే రైతులకు విలువిచ్చినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు చామకూరి సాయిబాబు, గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం, పసుల రవి యాదవ్, భిక్షం, మల్లయ్య, వెంకన్న, సత్తిరెడ్డి, జగన్ రెడ్డి, యాదగిరి గౌడ్, రామ్మూర్తి, ఉప్పలయ్య, సతీష్, చంద్రు, సుధాకర్, దేవలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతన్న జన్మదిన వేడుకలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తునికి సాయిలు గౌడ్, మట్టపల్లి వెంకట్, కడారి దేవదాస్, తాటిపాముల సుధాకర్, బానోతు పూర్ణనాయక్, ఉప్పుల నాగమల్లు, నల్లబెల్లి వెంకటేష్, పోలేపల్లి కిరణ్, బొజ్జ సాయికిరణ్, బొంకూరి మల్లేష్, వెంకటనర్సు, పులుగుజ్జ మహేష్, పోడేటి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ సైదులు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్



సైదులు మాట్లాడుతూ సోమప్ప దేవాలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్, హెల్త్ క్యాంపు,నీటి సౌకర్యం, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, ఎంపిడివో సోమ సుందర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సౌమ్యశ్రీ, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఆలయ ఈవో మృత్యుంజయశాస్త్రి, ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, హెడ్ కానిస్టేబుల్ చారి, ఎంపిడివో హరి, పంచాయతీ కార్యదర్శులు రమేష్,స్వరూప పాల్గొన్నారు.

# వైభవంగా పరమపదోత్సవం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలలో భాగంగా మూడవరోజు ప్రాతఃకాలంలో పల్లకిసేవ జరిగింది. నమ్మాళ్వార్లు పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఆలయంలో భద్రపీఠంపై నమ్మాళ్వార్లు వేంచేసి షోడషోపచార పూజలను అర్చకులు నిర్వహించారు. ప్రధాన అధ్యాపకులు శ్రీమాన్ బదరీనారాయణచార్యులు నమ్మాళ్వార్ల వైభవాన్ని, పరమపదోత్సవ ప్రాముఖ్యతను భక్తులకు వీనువిందుగా వివరించారు. తితితే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తిరుప్పావై ప్రచారకులు ముడుంబై దామోదరచార్యులు పాడిన ఆళ్వార్లు కృప సేయవే కీర్తన భక్తులను విశేషంగా ఆకట్టు కుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ ధీపాలతో మామిడి తోరణాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,అధ్యాపకులు శ్రీమాన్ రామచంద్రాచార్యులు,స్థానా చార్యులు, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, భాస్కరా చార్యులు,మహిళలు గుండా ఆండాలు,ఉప్పల పద్మ, వెన్న పద్మ, వంకాయల పద్మ, పిచ్చమ్మ, భారతమ్మ,సుకన్య,లలిత పాల్గొన్నారు.

# సారాయి అమ్మకాల పై ఉక్కుపాదం

### అక్రమంగా సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై గోపికృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సారాయి అమ్మకాలపై పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణ ఉక్కుపాదం మోపారు. మండల పరిధిలోని జల్మలకుంట తండ శివారులో వ్యవసాయ క్షేత్రం వద్ద సారాయి తయారికి ఉపయోగించే 40 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని పారబోసి తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అక్రమంగా సారాయి తయారీ, అమ్మకాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికి కొంతమంది పై కేసులు నమోదు చేశామని అన్నారు. అదేవిధంగా అక్రమంగా సారాయి తయారు చేసి అమ్మకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్, లింగరాజు, రామాంజనేయులు, సాయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధి మాత్రమే

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కేవలం ప్రజా ప్రతినిధి మాత్రమేనని కార్యకర్తలకు ఎప్పటికీ బాస్ కాలేరని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్రరావు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి ఫామ్స్ ఇచ్చేది ఎమ్మెల్యే కాదని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (అధిష్టానం) ఇస్తారని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తికి తనే ఎమ్మెల్యేనని, తనే బాస్ అంటున్నారని, తమకు ఎమ్మెల్యేనని దీంట్లో ఎలాంటి సందేహం లేదని, కేవలం ప్రజా ప్రతినిధి మాత్రమే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. కార్యకర్తలకు మాత్రం ఎన్నటికీ బాస్ కాలేరని,తాము ఎల్లయ్య, మల్లయ్యలము కాదని, చిల్లర మల్లరా గాళ్లము కాదని, ఎమ్మెల్యేగా గెలిపించిన నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రంలో పార్టీ వేరు, ప్రభుత్వం వేరని తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో పార్టీ బీ ఫామ్స్ ఇచ్చేది ప్రభుత్వం కాదని,పార్టీ ఇస్తుందని తెలిపారు.రేపటి స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులకు ఇస్తారని వారు మండలాల్లోని ముఖ్య నాయకుల సమన్వయంతో పోటీచేసే కార్యకర్తలకు ఇస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్స్ పైన ఎమ్మెల్యే సంతకం చేస్తే అట్టి బీ ఫామ్ చెల్లదునే విషయం తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఖబర్దార్ అంటున్నారని, మిమ్మల్ని గెలిపించిన కార్యకర్తలని అంటున్నారా, తుంగతుర్తి ప్రజలను అంటున్నారా అని ప్రశ్నించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములా వచ్చిన ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలను ఖబర్దార్ అంటారా అని అన్నారు. ఎమ్మెల్యేకు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఫామ్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని, రేపు స్థానిక సంస్థ ఎన్నికల్లోకూడా బీ ఫామ్స్ ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి వస్తాయని, వాటి బాధ్యత అధికారులు చూసుకుంటారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే కానీ తమ కుటుంబ సభ్యులు గానీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని, అలాంటిది తమ కుమారులకు ఎన్నికల ఇంచార్జి బాధ్యతలు, పదవులు, కాంట్రాక్టులు కావాలి కానీ, ఏండ్ల తరబడి పార్టీకి విధేయులుగా పని చేస్తున్న నాయకులకు పదవులు ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నందునే నియోజకవర్గంలో విభిన్న స్వరాలు వినిపిస్తున్నాయని ఆరోపించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ప్రీతం అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, అండెం సంజీవ రెడ్డి ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యంతో పాటుగా, బాధ్యులుగా వ్యవహారాలు చూసుకున్న వారే కానీ, వారు ఎన్నడూ కూడా కార్యకర్తలను విస్మరించలేదని ఖబర్దార్ అంటూ, నేనే బాస్ అంటూ బెదిరించలేదని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం చెలాయించిన నాయకులను అక్కున చేర్చుకొని కాంగ్రెస్ కార్యకర్తలను పక్కనపెట్టి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నది ఎమ్మెల్యే సామేల్‌నని ఆరోపించారు. దయచేసి కలిసికట్టుగా పనిచేసేందుకు, నియోజకవర్గ అభివృద్ధికి మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసి సమన్వయ కర్తలను ఆ కమిటీ బాధ్యులుగా నియమించి అందరం కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

# హోరా హోరీగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల ర్యాలీలు, నామినేషన్లు

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు పట్టణంలో సోమవారం హోరాహోరీగా ర్యాలీలు నిర్వహించారు పూల రవీందర్ స్థానిక ఎన్జీ కళాశాల నుండి ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బహుజన సంఘాలు నాయకులతో కలిసి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని తన నామినేషన్ సమర్పించారు అదేవిధంగా సర్వోత్తమ్ రెడ్డి శ్రీపాల్ రెడ్డిలు గడియారం సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా పేర్లను నిర్వహించారు నామినేషన్ సమర్పించి ఏచూరి గార్డెన్స్ లో శ్రీపాల్ రెడ్డి ఎమ్మెస్ గార్డెన్స్ లో పూల రవీందర్లు సమావేశాలు నిర్వహించి తమకు మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని కోరారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు తమ మద్దతుదారులతో ర్యాలీలు నిర్వహించగా కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది పోలీసులు తక్షణమే స్పందించి వాహనదారులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం

**- కూర వెంకటేష్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, కానీ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన, తెలంగాణ రాష్ట్రం తిరోగమనములోకి పోయిందని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రైతు రాజ్యంగా చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసిందని, పేదలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు అమలు చేస్తుందని, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, గ్యాస్ సబ్సిడీ,రైతు భరోసా, బీసీ కమీషన్ ఏర్పాటు, కులగణన, రైతు కమీషన్ ఏర్పాటు, విద్యా కమీషన్ ఏర్పాటు, వైశ్య కార్పొరేషన్, రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము అని, గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము అని, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాము. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ,జయ జయహే తెలంగాణ అధికారిక గేయం, తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం, గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన,సంక్షేమ హాస్టల్స్‌కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము అని తెలిపారు. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం,ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము అని, ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం అని, తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం అని,గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం అని, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము అని తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము అని, అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము అని, ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము అని, తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము అని, ఇలా ఎన్నో సంక్షేమ ఆర్థిక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అందుతాయని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భువనగిరి మున్సిపాలిని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేసినారు.

## ఘన చరిత్ర ఉన్న సోమప్ప దేవాలయ అభివృద్ధికి నిధుల కొరత

*(మొదటిపేజీ తరువాయి)*

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది.

***శాశ్వత ప్రాతిపదికన కనీస సౌకర్యాలు కల్పించాలి***

ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు,స్నానపు గదులు, విశ్రాంతి గదులు, నిరంతరం విద్యుత్, రవాణా సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

***ఘనమైన గత చరిత్ర*** గతంలో సోమప్ప దేవాలయంలో వారం రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరిగేవని, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, మిర్యాలగూడ, సూర్యాపేట ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో వచ్చేవారని ఇక్కడ ఏర్పాటు చేసిన అంగడిలో వస్తువులు, బట్టలు, కిరాణం కొనేవారని, ఆ తరం పెద్దలు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన దేవాలయ అభివృద్ధిపై పాలకులు పట్టించుకోవడం లేలేదని వారన్నారు. ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు నిధుల కోసం గళం విప్పాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# యువతకు బహుమతులు ప్రధానం చేస్తున్న చండూరు ఎస్ఐ వెంకన్న



చండూరు, మేజర్‌న్యూస్ : యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన మార్గంలో తమ జీవిత గమ్యాన్ని వెతుక్కోవడం కోసం. అనేక రకాల ఒడి దుడుకులను వెతకవలసి వస్తుందని యువత క్రీడల్లో పాల్గొని తమ తమ సత్తా ఏమిటో తెలుసుకోవడం కోసం యువత సరైన క్రీడలు ఎంతో దోహ దపడతాయని నల్గొండ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో వహించిన మిషన్ పరివర్తన్ – యువతేజం కార్యక్రమంలో బాగంగా మండల్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో గెలుపొంది మొదటి బహుమతి – చండూర్ టౌన్, ద్వితీయ బహుమతి – ఇడికుడ, తృతీయ బహుమతి – కస్తాల గ్రామనికి చెందిన టీమ్‌లు కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో చండూరు ఏఎస్ఐ రాజు, స్వర్ణనాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో శ్రీభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి శాంతి కళ్యాణం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీవెంకటేశ్వరస్వామి 21వ వార్షికోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుండి సుప్రభాతం, పంచామృతాభిషేకం, నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం, సహస్రనామార్చన, శ్రీభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి శాంతి కళ్యాణాన్ని ప్రధాన అర్చకులు శ్రీసుదర్శనం శ్రీనివాసచార్యులు, బదరీ శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్‌సుజాత దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ యొక్క పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ యొక్క అనుభవాలను పంచుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో అందరూ కలిసిమెలిసి సందడిగా నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థుల విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోటోలను అందజేశారు. ముందుగా 20 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి మునుగోడు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయతతో పలకరించు కుంటూ బాగోగులను చర్చించుకున్నారు. తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సందడి చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు. వేడుకలకు అప్పటి ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, నళిని రంజన్, సునీత, రేణుకా దేవి, రహీం, రమాదేవి, వీరయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలతో తమకున్న అనుబంధం, చదువుకున్న రోజులలో పాఠశాలలో జరిగిన సంఘటనలు అనుభూతులను వివరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోలి శ్రీను, కంచర్ల సందీప్, యాసరాని శంకర్, పందుల రవిశంకర్, పందుల స్వామి, రాణి, దివ్య, భవాని, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం మరమ్మతుల పనులను పరిశీలించిన జిల్లా చైర్మన్ వంగవీటి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ బాపూజీ గ్రంథాలయం భవనంలో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరమ్మతు పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేసి పాటకులకు అందుబాటులోకి తేవాలని స్థానిక అధికారుల ఆదేశించారు. జిల్లాలో గ్రంథాలయాల భవనాల అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కృషి చేస్తున్నానని, కోదాడ నియోజకవర్గం లోని పలు గ్రంథాలయాలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల కోసం స్టడీ అవర్స్ కోసం వచ్చే అభ్యర్థులకు, నిరుద్యోగులకు దాతల సహకారంతో ఏర్పాట్లు చేస్తామని, అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ వెస్లీని కలిసిన మట్టిపల్లి సైదులు



మోతే, మేజర్‌న్యూస్ : సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల జరిగిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన జాన్ వెస్లీని హైదరాబాద్‌లోని మాకినేని పున్నయ్య భవన్‌లో సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మర్యాదపూర్వకంగా జాన్ వెస్లీనికలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ జాన్ వెస్లీ నాయకత్వంలో రాష్ట్రంలో సిపిఎం బలమైన పార్టీగా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సిపిఎం మండల కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం ఉన్నారు.

# జాతీయ ఇంధన భద్రత అరుదైన ఖనిజ సంపద అన్వేషణ

**● ఈఎస్సీఐలో రెండు రోజుల జాతీయ సదస్సు ● ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నాటికీ విద్యుత్ తరంగాలు, పరిశ్రమలు, రవాణా తదితర అనేక కాలుష్యాలు నుండి జీరో కార్బన్ ఫుట్ ప్రింట్ సాధించే దిశగా భారతదేశం పయనిస్తున్నదని, భూమి ఉపరితలం పైనున్న మినరల్స్ స్థానంలో సముద్రలోతుల్లో దాగిన క్రిటికల్ మినరల్స్ ను వెలికితీసే పనిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషియన్ టెక్నాలజీ తదితర ప్రభుత్వ సంస్థలు జాతీయ ఇంధన భద్రత పనిచేస్తున్నాయని ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. నేషనల్ ఎనర్జీ సెక్యూరిటీ- ఎక్స్ ప్లోరేషన్ అండ్ మైనింగ్ ఆఫ్ క్రిటికల్ మినరల్స్ అండ్ ఎలిమెంట్స్ ( - ) పై గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మైనింగ్ విభాగం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం 10-2-2025 న ప్రారంభమైంది. ఈ సందర్భంగా హాజరైన డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ దేశ అభివృద్ధిలో ఖనిజ సంపద ప్రధానమైనదని, భూమి ఉపరితలం పైని ఖనిజ సంపద కన్నా ఎన్నోరెట్లు విలువైన ఎక్కువ ఖనిజ సంపద సముద్రగర్భంలో దాగివుందన్నారు. టెక్నాలజీ ద్వారా మాత్రమే ఈ సంపదను పైకి తీయడం సాధ్యమవుతుందని, అతి సూక్ష్మంగా న్యానో పార్టికల్స్ మాదిరిగా కూడా వుండే కోబాల్ట్, కాపర్, లిథియం, నికెల్ తదితర సుమారు 24 రకాల క్రిటికల్ మినరల్స్ దేశ అభివృద్ధిలో కీలకమైన ఖనిజ సంపద అన్నారు. అరుదైన ఖనిజ సంపదగా పేర్కొనబడిన లిథియం, నికెల్ లాంటివి విండ్ టర్బైన్స్, ఎలక్ట్రిక్ కార్లు, స్పేస్, న్యూక్లియర్ పవర్, , డిఫెన్స్ , టెలికమ్యూనికేషన్ హై-టెక్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో బాగా ఉపయోగిస్తున్నామని, అరుదైన ఖనిజాల అన్వేషణ మరియు గనుల తవ్వకంపై ఇలాంటి జాతీయ సదస్సులు నిర్వహించడం వలన నూతన ఆవిష్కరణలకు మార్గం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో మరొక అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విజిటింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ యమునా సింగ్ మాట్లాడుతూ భారత కీర్తి ప్రతిష్టలను చాటే ఇస్రో లాంటి శాస్త్రవేత్తలతో పాటుగా పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించాడనికి, జీరో కార్బన్ ఎమిషన్ సాధించే దిశలో ఇంజనీరింగ్ యువత ముందుకు రావాలన్నారు. భారతదేశం క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, రేనోవెబుల్ ఎనర్జీ తదితర లక్ష్యాలతో



పాటుగా క్రిటికల్ మినరల్స్ అన్వేషణపై కూడా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రాధాన్యతను వివరించడం జరిగిందన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పూర్వ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హరి సర్వోత్తమ్ మాట్లాడుతూ భారత్ సెమి కండక్టర్ హబ్ గా మారే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. సముద్రలోతుల్లో విలువైన ఖనిజ సంపద దాగి ఉందని, మినరల్ ఇంజనీరింగ్ ద్వారా మాత్రమే ఈ సంపదను వెలికి తీయడం సాధ్యమవుతుందన్నారు. ఇందుకోసం నైపుణ్యత కలిగిన ఇంజనీరింగ్ విధానాలు అవసరమన్నారు.ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ ... ఇండియా విజన్ లో ప్రధానమైన నేషనల్ మినరల్ పాలసీ ద్వారా క్లీన్ ఎనర్జీ, జీరో ఎమిషన్ వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి చర్చలు, సమావేశాలు ద్వారా నెట్ జీరో కార్బన్ సాధించడమే లక్ష్యం గా పనిచేస్తున్నదన్నారు. ఇలాంటి జాతీయ సమావేశాల ద్వారా ఒక రోడ్ మ్యాప్ తయారవుతుందన్నారు. సెమినార్ నిర్వాహకులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మైనింగ్ డివిజన్ హెడ్ కె.జె. అమర్ నాథ్ మాట్లాడుతూ ఖనిజాలు అనేవి అనేక పరిశ్రమలకు మూలాధారమని, ఖనిజ సంపదకు మరొక ప్రత్యామ్నాయం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కారణమైన ఖనిజ సంపద పరిశోధన, అన్వేషణ కోసం భారత ప్రభుత్వం రూపొందించిన క్రిటికల్ మినరల్స్ మిషన్ బలోపేతానికి జాతీయ సమావేశాలు అవసరముందన్నారు. సమావేశంలో పలు ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు, ప్రొఫెసర్స్, అధికారులు పాల్గొన్నారు. కోల్ ఇండియా లిమిటెడ్, జాతీయ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రెండు రోజులు ఈ జాతీయ సెమినార్ ను స్పాన్సర్ చేసింది.

## ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్‌కు స్థానం లేదు

**విహెచ్‌పి**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిపై దాడిని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ గారి ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ గారు తీవ్రంగా కృషిచేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికి లోబడే పనిచేయాలని.. అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దుండగులను చట్టపరంగా శిక్షించి, రంగరాజన్ గారికి ప్రత్యేక రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సోమవారం ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని ఓబీసీ మోర్చా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ దుశ్చర్యను అత్యంత దుర్మార్గమైన, అనైతికమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ దాడి ద్వారా దైవ సేవలో నిమగ్నమైన రంగరాజన్ కుటుంబం భయాందోళనలు చెందే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ ఘటన ద్వారా రాష్ట్రంలో శాంతి భద్రతలు, ప్రజా రక్షణ వ్యవస్థలు తీవ్రంగా దిగజారిపోతున్నట్లు నిరూపితం అయ్యాయని ఆవేదన చెందారు. ఇలాంటి దాడులు ఎవరు చేసినా, ఏ సంస్థ జరిపిన ఉపేక్షించకూడదని ఆగ్రహించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గ ఘటనలు మరల జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలను పటిష్టపరిచి కఠినంగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది

**● మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ● కొడంగల్ రైతు ధర్నాకు కార్యకర్తలతో వెళ్లిన రంగారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు మహా ధర్నాకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు తెలంగాణలోని 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో జరిగిన రైతు మహాధర్నాలో రైతులను చూస్తుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. తన నియోజకవర్గం ప్రజలకే ఇచ్చిన వాగ్దానాలు రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇలాంటి పథకాలు ఏమి ఇవ్వలేదని విమర్శించారు. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్దని గుర్తు చేశారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు..



కేసీఆర్ను తిట్టుడు తప్పా రేవంత్ రెడ్డికి పాలన చాత కాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, వెముల ఆంజనేయులు, పర్వత సతీష్ కుమార్, పల్లవ బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, సిల్వర్ మనీష్, జగదీష్, రాము, భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## తమ సోదరీ వివాహానికి రావాలని ఎమ్మెల్యే 'మర్రి' కి..'గౌలీకర్ బ్రదర్స్' ఆహ్వానం..



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 19 వ తేదీన చక్రిపురం క్రాస్ రోడ్ లోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరగనున్న తమ సోదరి శ్రేయ- జయకుమార్ ల వివాహమహోత్సవానికి హాజరు కావాలని మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నేతలు గౌలీకర్ శైలేందర్, గౌలీకర్ దినేష్ కుమార్ లు ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పెండ్లిపత్రికను అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు అమీనుద్దీన్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా కళామయూరి 'మేఘన' కూచిపూడి నృత్య అరంగేట్రం..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీసాయి నటరాజ కూచిపూడి డాన్స్‌అకాడమీ (ఈస్ట్‌మారేడ్‌పల్లి) ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జి.మేఘన కూచిపూడి నాట్యఅరంగేట్రం కనులపండువగా జరిగింది. కళాశ్రీ పి.రమాదేవి నృత్యగురువు. గోరుకంటి వెంకటేశం-మీనాల సుపుత్రి మేఘన.బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్)పూర్తి చేసింది మేఘన.తెలుగు విశ్వవిద్యాలయం నుండి కూచిపూడి లో సర్టిఫికేట్‌కోర్సు,డిప్లొమా, ఎంఏ (డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత)పూర్తిచేసింది.జీ20 సదస్సు(న్యూఢిల్లీ)లో పాల్గొని తన నృత్య ప్రతిభను చాటుకుంది మేఘన.కర్ణాటక,కేరళ లో జరిగిన పలు పర్వదిన వేడుకల్లో పాల్గొని నృత్యప్రదర్శన ఇవ్వడం విశేషం!.ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన పలు నృత్యపోటీల్లో పాల్గొని తన సత్తాచాటింది మేఘన. అవార్డులను, బిరుదులను పొందింది. 'కళామయూరి' అవార్డును అందుకుంది.గురువు వద్ద అంకితభావంతో నృత్యవిద్యనేర్చుకుని గురు సమక్షంలోనే కూచిపూడి నృత్య రంగప్రవేశం చేయడం విశేషం.పద్మశ్రీ ఉమామహేశ్వరి, నృత్యగురువు కళాకృష్ణ, భువనగిరి ఎమ్మెల్యే కే.అనిల్‌కుమార్ రెడ్డి, ఆర్.చంద్రమౌళి,సుధీర్‌రావు, డాక్టర్.విజయపాల్(తెలుగు విశ్వవిద్యాలయం) -అతిథులుగా పాల్గొని మేఘనను అభినందించారు. నృత్యగురువు డా.పి.రమాదేవి, ఐవీ రేణుకాప్రసాద్(మృదంగం), కే.సాయికుమార్(వయొలిన్), ఉమావెంకటేశ్వర్లు(ఫ్లూట్), శ్రీధరాచార్య,మురళీకృష్ణ, సాయికుమార్(మేకప్), బస్వరాజు, సతీశ్‌కుమార్(ఫోటోగ్రఫీ)..తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. మహాగణపతి,సరసిజనాభ సోదరి,వినతులు వింటివా యశోద, శంకర శ్రీగిరి, మాధవ మమవదేవ,తత్తర పడనేల, వైద్యానాథ భాగవతార్ థిల్లాన..తదితర సప్త(7)నృత్యాంశాలతో సమ్మోహన పరిచింది మేఘన!

# సాయి గాయత్రిలో ఘనంగా సైన్స్ ఫెస్ట్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయంలో సోమవారం సైన్స్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి వెంకటేశ్వర్లు ప్రారంభించారు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పుర ప్రముఖులు అధికారులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి విద్యార్థులచే తయారు చేయబడిన విద్యా అంశాలను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 నమూనాలను తయారుచేసి విద్యార్థులు అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమాన్ని తిలకించి విద్యార్థులను ఆశీర్వదించిన పెద్దలందరికీ పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉషారాణి ఏవో ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు భావిభారత పౌరులు వారి సృజనాత్మకత దేశానికి ఎంతో అవసరమని ఇలాంటి నూతన ఆవిష్కరణలు మరెన్నో చేసి విద్యార్థులు దేశాన్ని అభివృద్ధి పథకం వైపు తీసుకువెళ్లాల్సిందిగా కోరుతూ పిల్లలందరినీ అభినందించారు.

### సర్వేల పేరుతో

# ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా

### యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : సర్వేల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేయడం సరికాదని యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన తరువాత నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటిబునాది గాని కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువ, పిలాయిపల్లి కాలువలకు దాదాపు 500 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సుప్రయాణం. సబ్సిడీ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు బడుగు బలహీన పేద ప్రజలందరికీ ఇప్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లయిన కొత్త రేషన్ కార్డు గాని సాగు నీటి కాలువల కోసం నిధులు తేగలిగినాడ అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అనిల్ కుమార్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా సర్వేల పేరుతో ప్రజలను అయోమయంలో పడేసి తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన చిల్లర పనులు మానుకొని జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని బద్దం వాసు దేవ రెడ్డి కోరారు.

# ప్రజా సమస్యల పై పోరాడుతున్న ఏకైక పత్రిక సూర్య దినపత్రిక

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలకు వారధి, ప్రజా సమస్యల పై నిత్యం పోరాడుతున్న సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు అన్నారు. సోమవారం సూర్య డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంకణాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఎలక్షన్లు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ 100 పై స్థానాలు సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ గెలుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టినవారు చరిత్రలో ఇప్పటికి ఎవరు నిలవలేదని ఆయన అన్నారు. సూర్య పత్రిక ప్రజల పక్షాన, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్నందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉండాలని ఆయన కోరారు. చింతపల్లి మండల సూర్య రిపోర్టర్ పోల అశోక్ సినిమా డైరెక్టర్ కంకణాల గోపీనాథ్ రెడ్డి, సూపర్వైజర్ గురు ఉన్నారు. గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సినిమా రంగానికి సంబంధించి ప్రతిరోజు ఒక పేజీ కేటాయించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎర్ర జెండా యోధుడు జినుకుంట్ల లింగయ్య మృతి



కనగల్, మేజర్‌న్యూస్ : సిపిఐఎం సీనియర్ నాయకులు జినుకుంట్ల లింగయ్య సోమవారం సాయంత్రం స్వగ్రామమైన ధర్వేశిపురంలో మృతి చెందారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కోయ అనంతరెడ్డి, చిలక రాజు మారయ్యల నాయకత్వంలో పనిచేశారు. సిపిఐఎం నల్గొండ డివిజన్ కమిటీ సభ్యులుగా, గీత కార్మిక సంఘం నల్గొండ డివిజన్ కార్యదర్శిగా, అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేయడంతో పాటు, కనగల్ మండలం లో అనేక గ్రామాల్లో పేదలకు భూమి పంచడంలో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా ధర్వేశిపురం గ్రామ సర్పంచ్‌గా పనిచేసే ప్రజల మన్ననలు పొందారు. కమ్యూనిస్టు పార్టీలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే ఉండి మృతి చెందడం సిపిఐఎం పార్టీకి తీరని లోటు. ఆయన అంత్యక్రియలు కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామంలో ఫిబ్రవరి 11 మంగళవారం మధ్యాహ్నం జరుగుతుందని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

### తమను ఇబ్బందులు గురి చేస్తున్న నకిరేకల్

# సీఐ పై చర్యలు తీసుకోవాలి

### పిడిఎస్ బియ్యం సరఫరా చేసే వారికి మద్దతిస్తున్న సిఐ




నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : తమను ఆర్థికంగా మానసికంగా ఇబ్బం దులు పెడుతున్న నకిరేకల్ సిఐ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మాచ్చపోతుల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని రామగిరిలో గల ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటికల్ గ్రామానికి చెందిన నోముల రామలింగయ్య, నోముల సైదులు పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుంటే వారి మీద చర్యలు తీసుకోమని తాను తన భార్య సరిత కోరగా పట్టించుకోకుండా సిఐ రాజశేఖర్ వారి వద్ద నుండి లంచాలు తీసుకొని తమ మీదనే ఉల్టా కేసులు పెట్టి జైలుకు పంపాడని అన్నారు. అధికారులకు అనేకమార్లు జిల్లా స్థాయి, నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్ మల్టీ జోన్ 2 పోలీస్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసిన పట్టించుకోకుండా మీ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సిఐపై చర్యలు తీసుకోకపోతే ఈనెల 20వ తేదీన హైదరా బాద్లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంపాలా పురుషోత్తం రెడ్డి, జానయ్యలు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా అనితరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన దేవరం అనితరెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధలు మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలిగా దేవరం అనితరెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అనితరెడ్డి మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి,మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అలకలాంబకు కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మహిళలను అధిక సంఖ్యలో చేర్పించి, మహిళా కాంగ్రె స్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.